

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# స్థానిక ఎన్నికలు ఆపటానికే కాంగ్రెస్ ప్రయత్నం

**-మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి**

**వికారాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికలు జరుగకుండా ఆపాలని కాంగ్రెస్ ప్రభుత్వం శతావిధాల ప్రయత్నం చేస్తోందని మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. మంగళవారం వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్యతిథిగా హాజరై మాట్లాడారు. చిత్త శుద్ధి లేని కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు జరుపకుండా ఇన్ని రోజులు కాలయాపన చేసిందని, ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ చట్టబద్ధంగా చేయకుండా న్యాయస్థానాన్ని అడ్డుగా పెట్టుకొని ఎన్నికలు ఆపాలని యత్నిస్తోందని ఆరోపించారు. 50 శాతాన్ని మించి రిజర్వేషన్లు అమలు చేయవద్దని రాజ్యాంగంలో ఉన్నప్పటికీ కేవలం బీసీలకే 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని బీసీ లను మభ్యపెడుతుందని అన్నారు. అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేదని అన్నారు. బతుకమ్మ పండుగకు ఒక్క ఆడ పడుచుకు కూడా చీర ఇవ్వని ప్రభుత్వం..మహిళలను ఎలా కోటీశ్వరులను చేస్తారని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొంది..కాంగ్రెస్‌లో చేరడం సరైంది కాదని, స్పీకర్ ముందు మాత్రం బీఆర్ఎస్‌లో ఉన్నామని చెప్పడం సరైంది కాదన్నారు. బీఆర్ఎస్‌లో ఉంటే ఈ కార్యకర్తల సమావేశానికి ఎందుకు మిగతా 2లో



మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



2

## సద్దుల బతుకమ్మ.. పోయిరావమ్మ

**వేడుకగా ముగిసిన బతుకమ్మ సంబురాలు**

**ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మహిళల కోలాహలం**



4

## నమస్తే.. సదానందరూపే

**వైభవంగా దుర్గాష్టమి వేడుకలు**

**అమ్మవారి ఆలయాల్లో విశేష కుంకుమార్చనలు**

**చండీ హోమాలు**

**వెల్లివిరిసిన ఆధ్యాత్మిక చైతన్యం**

# వదల బొమ్మాళీ..



**సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో దళారుల దందా**

**నిబంధనలకు విరుద్ధంగా 300 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్**

**ఐదు నెలల క్రితమే ఇద్దరు అధికారుల సస్పెన్షన్**

**అయినా మారని అధికారుల తీరు**

**కార్యాలయంలో దర్జాగా పెత్తనం చేస్తున్న ప్రైవేటు వ్యక్తులు**

**అక్రమ రిజిస్ట్రేషన్లు చేయాలంటూ బేరసారాలు**

**ఒత్తిడి భరించలేక సెలవుపై వెళ్లిన ఇన్చార్జ్ అధికారి**

**తాండూరు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** తాండూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు తీరు ఇంకా మారడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా 300 డాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్ చేసిన పొరపాటుకు ఇద్దరు అధికారులను సస్పెండ్ చేశారు. ఈ తంతు జరిగి నాలుగైదు నెలలు కూడా గడవలేదు. మళ్లీ దళారులు ఆఫీసులో ఈగల్లా ముసురుకున్నారు. ఇల్లీగల్ డాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్ చేయాలంటూ అధికారులపై ఒత్తిడి చేస్తున్నారు. అసలై అద్దె కొంపలో కొనసాగుతున్న ఇరుకు ఆఫీసులో తీవ్ర అసౌకర్యంగా ఉంటుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన ప్రజలకు నానా కొర్రీలు పెడుతున్న అధికారులు అడ్డదారిలో వచ్చి ఆఫీసులో తిష్టవేస్తున్న దళారులకు తమ కుర్చీలు వేస్తున్నారని పలువురు మండిపడుతున్నారు. సోమ, మంగళవారాల్లో పలువురు తీవ్ర అసౌకర్యానికి గురైనారు. దళారులను కంప్యూటర్‌ల వద్ద ఎలా కూర్చోబెడతారంటూ తిమ్మారెడ్డి అనే వ్యక్తి అధికారులపై మండిపడ్డారు. మూడు రోజులుగా ఆఫీసు చుట్టూ తిరుగుతున్నా తన ఆస్తికి సంబంధించిన రిజిస్ట్రేషన్ వాయిదా వేస్తున్నారని వాపోయారు. ఆఫీసు కంప్యూటర్ గదిలో కూర్చున మధ్యవర్తుల ఫొటోలు తీసి మీడియా పంపించారు. వారికి ఎందుకు అందలం ఎక్కిస్తున్నారని ప్రజాసంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. రెండున్నరేండ్ల క్రితం ఓ సబ్ రిజిస్ట్రార్ లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సంఘటన, నాలుగు నెలల క్రితం మరో ఇద్దరు అధికారులు సస్పెండ్‌కు గురైనా ఆఫీసులో మాత్రం ఎలాంటి మార్పులు కనిపించడం లేదు. ఇల్లీగల్ ఫైళ్ల రిజిస్ట్రేషన్ చేయాలంటూ ఇన్చార్జ్ అధికారి సాయిపై పలువురు దళారులు ఒత్తిడి చేయడంతో ఆయన వారం రోజుల పాటు సెలవుల్లోకి వెళ్లిపోయారు. ప్రస్తుత ఇన్చార్జ్ అధికారి దళారుల ఒత్తిళ్లను తట్టుకోలేకపోయారు. వారు ఆఫీసులో చొరబడి హంగామా సృష్టిస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు. పోలీసులు రంగప్రవేశం దళారుల ఆట కట్టించాలని స్థానికులు అంటున్నారు.



తాండూరు సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో దర్జాగా తిష్టవేసిన దళారులు

# వి'పత్తి'ని

## ఎదొర్కొనేదెలా...

**దిగుబడి దశలో చేటు తెచ్చిన వర్షాలు**

**పంట నల్లగా మారిందని పత్తి రైతుల ఆవేదన**

**క్వింటా రూ.8110 చొప్పున ప్రభుత్వం మద్దతు ధర**

**రూ.6000 లకు మించి రాదంటూ దళారీల దగా**

**తేమ పేరుతో ధరల కోత**

**రంగారెడ్డి ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** తెల్లబంగారం సాగు చేసిన రైతులకు నిత్యం కష్టాలే ఎదురవుతున్నాయి. ఎదిగే దశలో వర్షాలు కురవడంతో పంట పాడైంది. మరో వైపు కోత దశలో ఉన్న నమయంలో వర్షాల రాకతో పత్తి నల్లగా వారిందని రైతులు ఆవేదన చెందారు. రంగారెడ్డి జిల్లాలో పత్తి పంటను గత ఏడాది కంటే ఎక్కువగా ఈ సారి సాగు చేశారు. కాలం కలసి రాక దిగుబడి గణనీయంగా తగ్గి భారీగా నష్టపో యే ప్రమాదం నెలకొంది. పత్తిని కోయాలంటే రోజుకు రూ.400 నుంచి రూ.500 వరకు చెల్లించా లని కూలీలు డిమాండు చేస్తు న్నారని రైతులు వాపోతున్నారు. తొలిసారి కోసిన పత్తిలో తేమ శాతం ఎక్కువగా ఉంటోందని ఇంటికి తెచ్చిన పంటను ఇళ్ల ముం దు ఆరబెడుతున్నారు. మరో వైపు



తేమశాతానికి పూర్తిగా పాడైన పైరు నుంచి కోత పెట్టిన పత్తిలో కాయలు వస్తున్నాయి. వాటిని పత్తి నుంచి వేరు చేయడానికి మహిళా కూలీలు, రైతులు వాటితో కుస్తీ పడుతున్నారు. జిల్లాలో ఏ పల్లెకు వెళ్లినా రైతుల ఇళ్ల ముందు పత్తిని ఆరబోసిన దృశ్యాలే కన్పిస్తున్నాయి. జిల్లాలోని మాడ్గుల, తలకొండపల్లి, అమనగల్లు, మండలలోని గ్రామాల్లో కాయల నుండి పత్తిని వేరు చేస్తున్నారు. సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు క్వింటా రూ.8110 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కాని కొనుగోలు కేంద్రాలు నేటికి ప్రారంభం కాలేదు. దళారీలు మాత్రం రూ. 5000, నుంచి రూ.6000 లకు క్వింటా చొప్పున కొనుగోలు చేస్తామని రైతులకు చెబుతున్నారు. తీసిన పత్తిని అమ్మితే కూలీలకు సరిపడే డబ్బులు చేతికి రావడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులను మోసగించేందుకు వ్యాపారులు పన్నాగాలు పన్నుతున్నారు. తక్షణమే సిసిఐ కేంద్రాలను ప్రారంభించి కోనుగోలు ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

**(ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి)**

స్థానిక సంస్థలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వ తీసుకున్న నిర్ణయం అనేక విమర్శలకు దారి తీస్తోంది. ఆదరబాదరగా జీవో 9 జారీ చేయడం, మరుసటి రోజే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడం పట్ల న్యాయ నిపుణులు అనేక సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును శాసనసభలో పలుమార్లు ప్రవేశపెట్టినా ఇప్పటి వరకు గవర్నర్ ఆమోదం పొందలేదు. బిల్లు ఇంకా చట్టం కానందున బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యం కాదంటున్నారు. ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీలకు 27 శాతం రిజర్వేషన్లు ఉండగా బీసీలకు 42 శాతం కల్పిస్తే 69 శాతానికి చేరుకుంటుంది. ఇది పూర్తిగా నిబంధనలకు విరుద్ధమని అంటున్నారు. ఒకవేళ ఈ రిజర్వేషన్లు సాధించాలంటే సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటీషన్ వేయాలని, లేదా రాజ్యాంగ సవరణ చేసి షెడ్యూల్ 9లో చట్టాలను పొందుపరచాల్సి ఉంటుందని న్యాయ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడు ప్రభుత్వం షెడ్యూల్ 9లో పొందుపరిచి విద్య, ఉద్యోగావకాశాల కోసం 69 శాతం రిజర్వేషన్లు కల్పిస్తుందని గుర్తు చేశారు. ఈ వ్యవహారం ఇంకా కోర్టు పరిధిలో ఉందంటున్నారు. 2011 జిల్లాల జనాభా ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు కలిపి 50 శాతం రిజర్వేషన్లు కల్పించవచ్చు. ఈ రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టు పలు కేసులను ఉటంకిస్తూ స్పష్టమైన సూచనలు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం జీవో 9 జారీ చేయడంపై పలువురు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. రిజర్వేషన్ల అమలు చేసే అంశంలో స్థానిక సంస్థలలో కులాల వారీగా వెనకబాటు తనాన్ని నిర్ధారించాలి. పలు న్యాయపరమైన చిక్కులు ఉన్నందున రిజర్వేషన్లపై జారీ చేసిన జీవోపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామపంచాయతీల ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటికీ అక్టోబరు 8న కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకుంటుంది. ఎన్నికల నోటిఫికేషన్ రావడం కష్టమేనని అంటున్నారు. ప్రస్తుతం రిజర్వేషన్లు పరిశీలించినట్లయితే వికారాబాద్ జిల్లా పరిషత్‌ను బీసీకి కేటాయించారు.

● 'రిజర్వు' సెగ

# ఇలా అయితే ఎలా ?





**జిల్లాలో జనరల్ కేటగిరీకి నామమాత్రంగా చోటు**

**కీలక స్థానాలు రిజర్వేషన్ వర్గాలకే కేటాయింపు**

**అన్ని మండలాల్లోనూ కాంగ్రెస్ నేతల్లో అసంతృప్తి**

**దీర్ఘకాలంగా మండల పదవులపై ఆశలు పెట్టుకున్న జనరల్ అభ్యర్థులు**

**బిసిలకు 42 శాతం కోటాతో తీవ్ర నైరాశ్యం**

**ఇలా అయితే కష్టమంటూ ఎమ్మెల్యేల వద్ద ఆవేదన**

**బిసి జనరల్‌కు జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవి**

**కొడంగల్ క్యాండిడేట్‌కే కట్టబెట్టే యోచన**

**ఆశలు వదులుకోవాలని పార్టీ పెదల నుంచి సంకేతాలు**

**అక్టోబరు 8 తర్వాత కోర్టు తీర్పుపైనే ఆఖరి ఆశలు**

ఈసారి పలు మండలాల్లో జడ్పీటీసీ, ఎంపీపీ పదవులను ఒకే సామాజికవర్గాలకు రిజర్వేషన్లు కల్పించారు. ఒక మండలంలో జనరల్ ఒక సీటుకు, బీసీ లేదా ఎస్సీ, ఎస్టీలకు రిజర్వు చేయాల్సిందని అంటున్నారు. ఉదాహరణకు పెద్దేముల్ మండలంలో జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలు ఎస్టీలకు రిజర్వు చేశారు. బషీరాబాద్ మండలంలో జడ్పీటీసీ, ఎంపీపీ బీసీలకు కేటాయించారు. పరిగి అసెంబ్లీ నియోజకవర్గంలో జనరల్‌కు ఒక్కస్థానం కూడా కల్పించలేదని తీవ్ర విమర్శలు వచ్చాయి. జిల్లాలోని దాదాపు అన్ని మండలాల్లో అధికార కాంగ్రెస్ నేతల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నది. శాసనసభ ఎన్నికలప్పటి నుంచి మండల పదవులపై కన్నేసిన జనరల్ అభ్యర్థులు తీవ్ర నైరాశ్యంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇదే విషయాన్ని తమ ఎమ్మెల్యేల దృష్టికి కూడా తీసుకువచ్చారు. జడ్పీ ఛైర్మన్ పదవి బీసీ జనరల్‌కు కేటాయించగా పరిగి, తాండూరు, వికారాబాద్ అభ్యర్థులకు కాకుండా కొడంగల్ వారికే కట్టబెట్టనున్నట్లు సమాచారం. ఈ సీటుపై ఆశలు వదులుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ పెద్దల నుంచి సంకేతాలు వచ్చినట్లు తెలిసింది. అయితే, అక్టోబరు 8 తర్వాత కోర్టు ఆదేశాలపైనే రెండో, మూడో శ్రేణి నేతల భవితవ్యం ఆధారపడి ఉన్నది.

**రంగారెడ్డి అర్బన్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** రిజర్వేషన్లు మారితే తమ పరిస్థితి ఏమిటని ఆశావాదులు వెనుకడుగు వేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు, రిజర్వేషన్లపై ఆశావహుల్లో అంతా అయోమయం నేలకొంది. కేసు కోర్టులో ఉండగానే ఎన్నికల షెడ్యూల్ విడుదలకవాడంతో అందోళలనలో అభ్యర్థులు ఉన్నారు. 42 శాతం రిజర్వేషన్లను ఒకవేళ కోర్టు కొట్టేస్తే.. పరిస్థితేమిటని ఆశావాహుల్లో ఆందోళ చెందుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్... దీనికి తోడు బీసీ లకు 42శాతం రిజర్వేషన్ల అమలుపై కోర్టు కొట్టేస్తే తమ పరి స్థితి ఏమిటనే ఆందోళన వారిలో నెలకొన్నది. ఒకవైపు కోర్టు కేసు, మరోవైపు ఎన్నికల షెడ్యూల్తో అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో దసరా కోసం, ఎన్నికల కోసం ఖర్చు చేసేందుకు ఆశావహులు జంకుతున్నారు. రిజర్వేషన్లు కిందామీదైతే ఆర్థికంగా భారీ నష్టాన్ని మూటగట్టుకోవాల్సి వస్తుందని. ఆందోళన చెందుతున్నారు. ఒకవేళ 42శాతం రిజర్వేషన్లను హైకోర్టు కొట్టివేస్తే ప్రస్తుతం బీసీలకు కేటాయించిన స్థానాల్లో మార్పులొస్తాయి. దీంతోపాటు ఓపెన్ కోటా, ఎస్సీ స్థానాల్లోనూ మార్పులు వచ్చే అవకాశాలున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రిజర్వేషన్ల అమలుపై అయోమయం నెలకొన్నది. ఆశావహులకు ముందు నుయ్యి.. వెనుక గొయ్యిస్థితేమిటని వారు ఆందోళన చెందుతున్నారు. భారీ మొత్తంలో ఖర్చు పెట్టిన తర్వాత రిజర్వేషన్లు మారితే నష్టపోవాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఒక వేళ ఆ భయంతో ఇప్పుడు పండుగలకు ఖర్చు చేయకుండా, ఎవర్నీ దగ్గరకు తీయకుండా ఉంటే

# దసరా సరదా చేయాలా వద్దా?

**లోకల్ ఎలక్షన్ షెడ్యూల్ వచ్చినా కదనరంగంలోకి దిగటానికి జంకుతున్న నేతలు**

**రిజర్వేషన్ల వ్యవహారంపై నేతల్లో అయోమయం**

**కోర్టు నిర్ణయంపై ఉత్కంఠ**

**కోటా అటూ ఇటూ అయితే పరిస్థితి ఏంటని ఆందోళన**

అయో మయం.. వెరసి ఆశావహుల గుండెల్లో దడపుడుతున్నది. బీసీలకు 42 రిజర్వేషన్ల ఏ ప్రకారం తమ గ్రామ ఎంపీటీసీ, జెడ్పీటీసీ సీట్లు తమ వర్గానికి (బీసీలకు) ఖరారయ్యాయనే సంతోషం వారిలో కనిపించడం లేదు. బీసీలే కాదు... ఇతర వర్గాల పరిస్థితీ ఇలాగే ఉన్నది. రిజర్వేషన్ ఖరారైందని ముందూ వెనక చూసుకోకుండా ఇప్పుడు ఖర్చు చేస్తే, ఒకవేళ రిజర్వేషన్లను ఒకవేళ రిజర్వేషన్లు కొనసాగిచి తర్వాత ఎవరూ తనను దగ్గరకు రానివ్వరనే ఆందోళన కూడా వారిలో నెల కొన్నది. ఈవిధంగా వారి పరిస్థితి ముందు నుయ్యి, వెనుక గొయ్యిలా తయారైందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రిజర్వేషన్లపై ఎటూ తేలకుండానే, కోర్టు తీర్పుతో సంబంధం లేకుండానే రిజర్వేషన్లు ఖరారు చేసి, షెడ్యూల్ ఇవ్వడమేమిటని చర్చించు కుంటున్నారు. రిజర్వేషన్లు కిందామీదైతే ఆర్థికంగాభారీ నష్టాన్ని మూటగట్టుకోవాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. బిసిలకు సంబంధించిన బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్లో ఉన్నది. దీనికితోడు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు. ప్రస్తుతం కాంగ్రెస్ సర్కార్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో ఇవ్వడంతో రిజర్వేషన్లు 69 శాతానికి చేరాయి. రిజర్వేషన్లపై ఎటూ తేలకుండానే, కోర్టుతీర్పుతో. సంబంధం లేకుండానే రిజర్వేషన్లు ఖరారు చేసి, షెడ్యూల్ ఇవ్వడమేమిటని చర్చించుకుంటున్నారు.







అనంతగిరి రోడ్డుపై

# అంత నిర్లక్ష్యమా!

**-చెట్ల కొమ్మలతో మూసుకుపోయిన ప్రధాన రహదారి**

**-అటవీశాఖ, ఆర్అండ్‌బీ శాఖల సమన్వయ లోపంతో ప్రయాణీకుల అవస్థలు**

**వికారాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** శని, ఆదివారాలు వస్తే చాలు వేలాది మంది పర్యాటకులు అనంతగిరి అందాలను వీక్షించేందుకు వస్తుంటారు. దానికి తోడు తాండూరు–హైద్రాబాద్ ప్రధాన రహదారి కావడంతో ప్రతినిత్యం వందల సంఖ్యలో వాహనాలు అనంతగిరి రోడ్డు మార్గం గుండానే ప్రయాణిస్తుంటాయి. ఇంత పెద్ద రహదారి అయిన ప్పటికీ ఈ మార్గం పొలాలకు వెళ్ళే పానాది రోడ్డును తలపిస్తోంది. దానికి కారణం అటవీశాఖ, మిగతా 2లో



2

## అధికారుల అలసత్వం..

**ఆవిరవుతున్న ఆహ్లాదం**

**-దశాబ్దకాలంగా ఊరిస్తున్న మినీ ట్యాంక్‌బండ్**

**-శిలాఫలకానికే పరిమితమైన సురసముద్రం చెరువు**

## ఓఆర్ఆర్‌పై .. నిషేధాజ్ఞలకు నీళ్లు?

**యథేచ్ఛగా టూవీలర్ల చక్కర్లు**

**టోల్ ప్లాజా ఉన్న ఆపేవారు లేరా?**

**తాజాగా కారు-బైక్ ఢీ : ఒకరు మృతి**

**మేడ్చల్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** ఓఆర్ఆర్‌పై అమలులో ఉన్న నిషేధాజ్ఞలు ఉల్లంఘనకు గురవుతున్నాయి. రోడ్డు ప్రమాద భద్రతా కారణాల రీత్యా ద్విచక్ర వాహనాలను అనుమతించ కూడదు. అయినా స్థానిక టోల్ ప్లాజా సిబ్బంది నిర్లక్ష్యం ఓ నిండుప్రాణాన్ని బలితీసుకుంది. ఓఆర్ఆర్ ఓ ఎక్స్‌ప్రెస్ వేని 100 కి.మీ. పైగా వేగంతో ప్రయాణించే వాహనాల కోసం నిర్మించారు. ఈ మార్గంలో ద్విచక్ర వాహనాలకు నిషేధం. అయితే మేడ్చల్ మండల పరిధిలోని కండ్లకోయ ఓఆర్ ఆర్‌పైకి తాజాగా ఓ బైక్ దూసు కెళ్లింది. వేగంగా వస్తున్న కారు ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహన చోదకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టి గుర్తు తెలియని వ్యక్తిగా నిర్ధారించారు. అతని వివరాలు తెలియాల్సి ఉంది. మృతి చెందిన వ్యక్తి సుమారు 40 నుండి 45 సంవత్సరాల వయస్సు ఉండి ఉంటుందని పోలీసులు తెలిపారు. మృతదేహన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం మార్చురికి తరలించారు. ఔటర్‌పైకి ద్విచక్ర వాహ నాలకు నిషేధం అమలులో ఉన్నప్పటికీ బైక్ లోపలికి రావడానికి ప్రధాన కారణం టోల్ ప్లాజా సిబ్బంది నిరక్ష్యం అయి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. టోల్ చెల్లించిన తర్వాతనే ఎవరైనా అనుమతించే సిబ్బంది బైక్‌ను ఎలా పంపించారని పోలీసులు ఆరా తీస్తున్నారు. దుండిగల్ సమీపంలోని ఓఆర్ఆర్ ఎగ్జిట్ 5 వద్ద ఈ బైక్ ఔటర్ రింగురోడ్డు పైకి వచ్చినట్లు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ఔటర్‌పై జరిగిన ప్రమాదంలో నుజ్జునుజ్జైన బైక్






రిజర్వేషన్ల కేటాయింపులో అన్యాయం జరిగిందని అధికారులకు ఫిర్యాదు చేస్తున్న బండలేమురు దళిత నేతలు

## స్థానిక ఎన్నికలను బహిష్కరిస్తాం

**మంచాల, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** మంచాల మండలం బండలేమురు గ్రామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ల కేటాయింపులో గ్రామానికి అన్యాయం జరిగిందంటూ మంగళవారం మండల అభివృద్ధి కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఎంపీటీసీ సర్పంచ్ స్థానాలతో పాటు పది పంచాయతీ వార్డులు ఉన్నాయని, ఆ స్థానాలను ఎస్టీలకు రిజర్వ్ చేయాగ సుమారు 200కు పైగా ఓటర్లు ఉన్న ఎస్సీలకు మాత్రం ఒక్క స్థానం కూడా రిజర్వ్ చేయలేదని దీనిపట్ల నిరాశకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ పాలకవర్గంలో దళితులకు ప్రాధాన్యం ఇవ్వకుండా, రాజకీయంగా ఎదగకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు. దళితుల పట్ల పక్షపాత ధోరణి తగదని డిమాండ్ చేశారు. దీనికి నిరసనగా ఈ స్థానిక ఎన్నికల్లో దళితులు ఎన్నికలకు దూరంగా ఉండాలని తమ నిర్ణయం అని మండల కార్యాలయంలోని సూపరింటెండెంట్ అజీమ్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆకారపు కృష్ణ, జోగు లింగస్వామి, మహేష్, దిలీప్, విజయ్ కుమార్, మహేష్, శివ,ప్రవీణ్, శివకుమార్‌లు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాలకు కోటాలో చోటేది?

**నందిగామ, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** నందిగామ మండలంలో 9 గిరిజన గ్రామాలు ఉన్న ఒక్క ఎంపీటీసీ స్థానం కల్పించకపోవడం అన్యాయమని షాద్నగర్ ఎల్ హెచ్ పి ప్రధాన కార్యదర్శి మూడవత్ మోహన్ నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజనులపై కక్షపూరితమైన రాజకీయం చేస్తే ఆందోళన కార్యక్రమాలు చేయాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు అయోధ్య శ్రీనివాస్ నాయక్, జటావత్ పరశురాం తదితరులున్నారు.

## చంద్రాయన్ గూడకు ఒక ఛాన్స్ ఇవ్వండి ప్లీజ్

**నందిగామ, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** నందిగామ గ్రామ పంచాయతీలో గత 25 సంవత్సరాల నుండి చంద్రాయన్ గూడకు ఉప సర్పంచ్ కానీ, ఎంపీటీసీ స్థానం కానీ అవకాశం ఇవ్వలేదని చంద్రాయన్ గూడ యువ న్యాయవాది గుండుబాయి శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న పల్లెలపై, గూడాలపై వివక్షత చూపకుండా ఎంపీటీసీ 3 స్థానం కేటాయించేలా అన్ని పార్టీల రాజకీయ ప్రముఖులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు ఒకసారి అవకాశం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నేత లచ్చిరెడ్డి

## స్థానిక ఎన్నికలకు కార్యకర్తలంతా సిద్ధం కావాలి

**మంచాల, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** రాబోవు స్థానిక ఎన్నికల్లో బిజెపి ఒంటరిగానే పోటీ చేస్తుందని దానికి కార్యకర్తలందరూ సిద్ధం కావాలని రాష్ట్ర నాయకులు గోగిరెడ్డి లచ్చిరెడ్డికి ఆదేశించారు. మంగళవారం స్థానిక సంస్థల ఉద్దేశించి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని మంచాల మండలం ఆరుట్లలో పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఇంజమూరి వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు దాన్నే భాషయ్య, పిపిసిఎస్ డైరెక్టర్ జనార్దన్ రెడ్డి, నరసింహారెడ్డి, శ్రీశైలం యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు జివిరాల పాండు, జక్క హరీష్ మండల ఉపాధ్యక్షులు, యాట రమేష్, మండల ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు మెండు వెంకటరెడ్డి, కొంగర శేఖర్ రెడ్డి, నల్ల రమేష్, జిలమోని వెంకటేష్, అని రెడ్డి వెంకట్ రెడ్డి, గద్దం రాజేందర్ రెడ్డి, గారుబండి రాజు గౌడ్ శ్రీశైలం, నెట్టు పాండు, పెద్దిరెడ్డి యాదగిరి రెడ్డి గారుపూర్ణ చందర్ గౌడ్ అన్ని గ్రామాల నాయకులు బూత్ అధ్యక్షులు అధ్యక్షులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### కడ్తాల్ పోలింగ్ కేంద్రాలలో భద్రతపై తనిఖీ

**కడ్తాల్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** స్థానిక ఎన్నికల నేపథ్యంలో కడ్తాల్ పోలీసులు భద్రత ఏర్పాట్లపై దృష్టి సారించారు. సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని ఎస్పైలు వరప్రసాద్, చంద్రశేఖర్ లతో కలిసి సీఐ గంగాధర్ పరిశీలించారు. పోలింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిఘా కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పోలింగ్ బూత్ నెంబర్లు, ఎన్నికల రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండలంలోని ఆయా గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించినట్లు సీఐ తెలిపారు.

## ఎన్నికలు ఆపటానికే కాంగ్రెస్ ప్రయత్నం

(మొదటి పేజీ తరువాయి)

రాలేరని ప్రశ్నించారు. రీజినల్ రింగు రోడ్డు విషయంలో నవాబుపేట మండల రైతులకు తీవ్ర అన్యాయం జరిగితే ఊరుకోమని, ఎకరం, అర ఎకరం ఉన్న రైతులు భూములు కోల్పోతే వారి పరిస్థితి ఏమిటని, ఈ విషయమై రైతుల పక్షాన ఉండి పోరాడుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ దొందు..దొందే..ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అందుకే కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో అధికంగా చేరుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగేందర్‌గౌడ్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్‌పటేల్, మాజీ జడ్పీటీసీ విజయ్‌కుమార్, నాయకులు ఎండి.గౌస్ తదితరులు పాల్గొన్నారు.

### ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్

**శామీర్‌పేట, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** అలియాబాద్ శ్రీరామచంద్రస్వామి ఆలయ ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్ జారీ అయినట్లు దేవాదాయ,ధర్మాదాయ శాఖ ఆలయ మేనేజర్ శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ శామీర్‌పేట మండలంలోని అలియాబాద్‌లోని శ్రీరామచంద్రస్వామి ఆలయంకు ధర్మకర్తల మండలి నియామకంకు ప్రభుత్వం హైదరాబాద్ దేవాదాయ,ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న భక్తులు ఆలయ ధర్మకర్తల నియామకంకు ధరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు.

## ఎగ్జిబిషన్‌లో అక్టోబర్ 2న రాముని పట్టాబిషేకం

**బేగంబజార్,సెప్టెంబర్ 30ప్రభాతవార్త:** రాజస్థానీ ప్రగతి సమాజ్, ఎగ్జిబి షన్ సంయుక్త ఆధ్వర్యంలో అక్టోబర్ 2వ తేదిన ఎగ్జిబిషన్ మైదానంలో రావణ దహనం అనంతరం,శ్రీరామున్ని పట్టాబిషేకం కార్యక్ర మాన్ని నిర్వహించడం జరుగుతుందని కన్వీనర్ గోవింద్ నారాయణ రాఠి తెలిపా రు.ఈమేరకుఎగ్జిబిషన్ మైదానంలోగ గోవింద్‌రాఠి,అబిడ్స్ ఎసిపి ప్రవీణ్ కుమార్, బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ పి.భరత్ కుమార్,కోశాధికారి గిర్ధారి లాల్‌డాగా, నందగోపాల్‌భట్టర్, సుమిత్‌రాఠి, మనోజ్‌జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి రోడ్డుపై అంత నిర్లక్ష్యమా!

(మొదటి పేజీ తరువాయి)

ఆర్‌అండ్‌బీ అధికారుల సమన్వయ లోపమేనని స్థానికులు మండిపడుతున్నారు. వికారాబాద్ పట్టణానికి 5 కిలోమీటర్ల దూరంలో అనంతగిరి కొండలు ఉంటాయి. అనంతగిరి ప్రకృతి అందాలను వీక్షించేందుకు వారాంతపు రోజుల్లో, ఇతర సెలవు దినాల్లో పర్యాటకులు వేల సంఖ్యలో వస్తారు. దానికి తోడు అనంతగిరిలో శ్రీ అనంత పద్మనాభ స్వామి వారు కొలువై ఉండటంతో, స్వామివారిని దర్శించుకునేందుకు ప్రతి నిత్యం భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. దీంతో అనంతగిరి రోడ్డు మార్గం ప్రతినిత్యం వాహనాల రద్దీ ఉంటుంది. రద్దీని దృష్టిలో ఉంచుకుని గతంలోనే 24 ఫీట్ల రోడ్డు మార్గాన్ని నిర్మించారు. ఈ మార్గం అటవీశాఖ పరిధిలోకి రావడంతో పలు ఆంక్షలు అమలులో ఉన్నాయి. వేగ నియంత్రణ, సిగరేట్ తాగేసి పారవేయడం, ప్లాస్టిక్ వాడక నియంత్రణ వంటి చర్యలు నిషేధం. అతి వేగంగా వెళ్ళితే..అడవిలో ఉండే జంతువులు రోడ్డును దాటే క్రమంలో ప్రమాదాలకు కారణమవుతాయని వేగ నియంత్రణ విధించారు. ప్లాస్టిక్ వంటివి అటవీ ప్రాంతంలో పారవేస్తే జంతువులు వాటిని తిని ఆనారోగ్యం పాలవుతాయని, సిగరేట్ తాగేసి పారేస్తే అటవీ ప్రాంతంలో నిప్పు చెలరేగి వృక్ష సంపద నశించే అవకాశం ఉంటుందని.. అటవీశాఖ ముందస్తు ఆంక్షలు విధించింది. రోడ్డుకు ఇరు వైపుల ఉన్న చెట్ల కొమ్మలు నరకాలంటే కూడా అటవీశాఖ అనుమతులు తప్పని సరి. ఈ ప్రక్రియ ప్రతి ఆరు నెలలకు ఒక సారి ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు చేపట్టాలి. ఇందుకు ఆర్‌అండ్‌బి అధికారులు అటవీశాఖ అధికారుల అనుమతి తీసుకునే ఇరు శాఖల అధికారుల సమన్వయ లోపం కారణంగా అనంతగిరి రోడ్డు మార్గంగా చెట్ల కొమ్మలతో కుదించుకుపోయింది. 24 ఫీట్ల రోడ్డు కాస్తా..చెట్ల కొమ్మలు అధికం పెరిగి 12 ఫీట్ల రోడ్డును తలపిస్తుంది. ఎదురెదురుగా రెండు వాహనాలు వస్తే..దాటి పోయే పరిస్థితి లేదు. ముఖ్యంగా బండ బావి వీరాంజనేయ స్వామి దేవాలయం దాటగానే రోడ్డు మార్గంలో చెట్లు కొమ్మలు అధికంగా పెరగడంతో రోడ్డు మార్గం మరీ కుదించుకుపోవడంతో పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అనంతగిరిని వీక్షించేందుకు వచ్చే పర్యాటకులు ఘాట్ రోడ్డులో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాధాల భారిన పడుతున్నారు. ఇప్పటికైన సంబంధిత అటవీశాఖ, ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు స్పందించి అనంతగిరి రోడ్డు మార్గంలో ఇరువైపుల పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**అడ్డగుట్ట,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** పేద ప్రజల సంక్షేమం కోసం సిఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. మంగళవారం తుకారాంగేట్‌లోని ఎమ్మెల్యే నివాసంలో తిరుమలగిరి మండలానికి చెందిన 9 మందికి మంజూరైన కళ్యాణ లక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే శ్రీగణేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి తహశీల్ధార్ బిక్షపతి, కాంగ్రెస్ నేతలు సంతోష్ యాదవ్, గౌతమ్, సంతోష్ పాల్గొన్నారు.

## అధికారుల అలసత్వం | ఆవిరవుతున్న ఆహ్లాదం

- దశాబ్దకాలంగా ఊరిస్తున్న మినీ ట్యాంక్‌బండ్
- శిలాఫలకానికే పరిమితమైన సురసముద్రం చెరువు సుందరీకరణ
- మొదటి విడతలో రూ.6.50కోట్లతో కట్ట విస్తరణ పనులు పూర్తి
- రెండో విడతగా మిగులు పనులకు రూ. 2.50 కోట్లు మంజూరు
- రెండున్నరేళ్ల క్రితం ఆర్భాటంగా శంకుస్థాపన
- అధికారులు, కాంట్రాక్టర్ల సమన్వయ లోపంతో మొదలు కాని పనులు
- ప్రభుత్వం విధించిన కాలపరిమితి ముగియడంతో స్థానికుల నిరసన




అధికారుల నిర్లక్ష్యాన్ని వెక్కిరిస్తున్న శిలాఫలకం

**ఆమనగల్లు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** ఆమనగల్లు సురస ముద్రం చెరువు సుందరీకరణ పనులు శిలాఫలకానికే పరిమిత మయ్యాయి. నిధులు కేటాయించినా పనులు మాత్రం అభివృద్ధి పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్‌ల నిర్లక్ష్యం తోడై ప్రభుత్వ ఆశయానికి గండి కొడుతోంది. దశాబ్దకాలంగా పట్టణ ప్రజల చిరకాల కోరిక మాత్రం అందని ద్రాక్షగా తయారైంది. వివరాలలోకి వెళితే.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్ళలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టణవాసులకు ఆహ్లాదాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నగరాల చెరువులను మిని ట్యాంక్‌బండ్ నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. అందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రత్యేక నిధులు కేటాయించి చెరువుల సుందరీకరణ పనులు చేపట్టింది. అందులో భాగంగానే ఆమనగల్లు పట్టణంలోని సురసముద్రం చెరువును మిని ట్యాంక్‌బండ్‌గా ఎంపిక చేసి మొదటి విడతలో రూ.6.50కోట్లు మంజూరు చేసింది. దీంతో సుందరీకరణ పనులు మొదలయ్యాయి. చెరువు కట్ట విస్తీర్ణం, తూంల అభివృద్ధి వంటి పనులు, చెరువు కట్టపైకి మార్గాలు, మెట్లు వంటి పనులను ప్రారంభించారు. ముళ్ళ పొదలతో అందవికారంగా ఉన్న చెరువుకట్టను సుందరీకరిస్తూ విశాలంగా వాహనాలు రాకపోకలకు అనువుగా పనులు కొనసాగించారు. సంకటోనిపల్లి చౌరస్తా నుండి ప్రారంభమైన కట్టపనుల అభివృద్ధి అలుగు దగ్గర వరకు చేపట్టారు. షాద్‌నగర్ రోడ్డు అనుసరించి ఉన్న కట్టను క్రిందిభాగం కాంక్రీట్ పనులతో గోడ కడుతూ దృఢంగా తయారు చేశారు. అభివృద్ధిలో భాగంగా బతుకమ్మ ఘాట్ కేంద్రాన్ని నిర్మించారు. కట్ట మీదుగా చెరువులోకి మెట్లు కట్టారు. కొన్ని రోజుల తరువాత పలు కారణాలతో పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. తిరిగి రెండవసారి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ చొరవతో టియూఎఫ్ఐడిసి సంస్థ ఆమనగల్లు మున్సిపాలిటి అభివృద్ధి క్రింద రూ. 15కోట్లు రుణాన్ని మంజూరు చేసింది. అందులో భాగంగానే మున్సిపాలిటి రూ. 2.50 కోట్లు మినిట్యాంక్‌బండ్ మిగులు పనులు చేపట్టేందుకు కేటాయించారు. టెండర్ ప్రక్రియ పూర్తి కావడంతో 2023 మే 15న మున్సిపాలిటి పాలకవర్గంతో కలిసి అప్పటి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మినిట్యాంక్‌బండ్ మిగులు పనులకు శంకుస్థాపన చేశారు. దీంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. శంకుస్థాపన చేసి ఏళ్ళు గడిచిపోవడంతో ప్రభుత్వం విధించిన గడువు పూర్తయిపోయింది. దీనికి అధికారులు, కాంట్రాక్టర్ల సమన్వయ లోపమే కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం మున్సిపాలిటి కమిషనర్ ప్రత్యేకంగా చొరవ చూపడంతో మినిట్యాంక్ బండ్ పనులు ప్రారంభించేందుకు ఇరిగేషన్‌శాఖ ఈఓటి (ఎక్స్‌టెన్స్ ఆఫ్ టైమ్ ) కోరుతూ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ప్రస్తుతం ప్రభుత్వ అనుమతి కోసం వేచి చూస్తున్నట్లు తెలిసింది. కాగా కాంట్రాక్టర్‌కు ఇవ్వవలసిన డిజైన్‌ను ఇప్పటికి ఇరిగేషన్‌శాఖ ఇవ్వలేదన్నది అంతర్గతంగా వినిపిస్తున్న మాట. అటు ప్రభుత్వ అనుమతి, ఇటు ఇరిగేషన్‌శాఖ డిజైన్ వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపినట్లు కమిషనర్ శంకర్‌నాయక్ తెలిపారు. చెరువుకట్టపై పెరిగిన చెట్లు, వ్యర్థాలతో మిని ట్యాంక్‌బండ్‌పై ఆహ్లాదకర వాతావరణం ఆవిరవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా పనులు పూర్తికావడానికి అధికారులు చొరవచూపాలని కోరుతున్నారు.

# ఆడపడుచుల ఆనందకేళి

## సందడిగా సద్దుల బతుకమ్మ వేడువలు

**కొత్తూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** ఆనందానికి, తెలంగాణ ఆత్మస్పూర్తికి ప్రతీక బతుకమ్మ అన్ని కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు.కొత్తూరు మున్సిపాలిటీ 6వ వార్డ్ లో మందోని బాయి మైసమ్మ ఆలయం ప్రాంగణంలో మంగళవారం రాత్రి సద్దుల బతుకమ్మ సంబరాలు వైభవంగా జరిగాయి. వార్డ్ కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను ఆలయప్రాంగణంలోవుంచి, పాటలు పాడుతూ , చిందులు వేస్తూ సాంప్రదాయ బతుకమ్మ ఆరాధన చేసారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక ఆత్మ. మహిళల ఐక్యత, ఆనందం, భక్తి భావాలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగను ప్రతి ఇంటిలో ఘనంగా జరుపుకోవాలి. సద్దుల బతుకమ్మతో ఆడపడుచులందరికీ ఆనందభరిత వాతావరణం నెలకొంటుంది. సమాజంలో సోదరభావం, కలిసికట్టుగా ముందుకు సాగే శక్తి బతు కమ్మ ఇస్తుంది అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పూలపం దుగగా ప్రసిద్ధి చెందింది. ఇది మహిళల పండుగగా, వారి ఆనందం, ఐక్యత, భక్తి భావాలకు ప్రతీకగా నిలుస్తుంది. రంగురంగుల పూలతో సుందరంగా అలంకరించిన బతుకమ్మను వుంచి, పాటలు పాడుతూ, చిందులు వేస్తూ జరుపుకుంటారు. ప్రకృతి సంపద, పూల అందాలను ప్రతిబింబిస్తూ, ఆడ పడుచుల ఉత్సాహంతో నిండిన ఈ పండుగ తెలంగాణ సాంస్కృతిక గర్వకారణంగా నిలిచిందని వివరించారు. అలాగే రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారుచేసిన మహిళలకు బహుమతులు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు కాలనీవాసులు తది తరులు పాల్గొన్నారు.

### ధారూర్ మండల కేంద్రంలో..

**ధారూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** ధారూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా బతుకమ్మ వేడుకలు జరుపుకొన్నారు.తెలంగాణలో ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ మహిళ పంచాయతీ కార్యదర్శులు తీరొక్క పూలతో బతుకమ్మ ను పేర్చి ఆట, పాటలతో పూజించి,ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ( ఇంచార్జి ఎంపీడీవో) షఫీ ఉల్లా ఖాన్, తహసిల్దార్ సాజిదా బేగం, సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ ఫహీం, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 6వ వార్డులో ఘనంగా సద్దుల బతుకమ్మ

**షాద్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 30, (ప్రభాత వార్త) :** తెలంగాణ సంస్కృతికి చిహ్నంగా నిలిచే బతుకమ్మ సంబరాలను షాద్నగర్ పట్టణంలోని 6వ వార్డులో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ లతా శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన సద్దుల బతుకమ్మ కార్యక్రమానికి వార్డులోని వివిధ కాలనీలో ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. రంగ రంగుల పూలతో చేసిన బతుకమ్మలను తీసుకొచ్చి మహిళలంతా ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ లతాశ్రీ శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... బతుకమ్మ సంబరాలను ప్రతి ఏటా కాలనీలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను నేటి తరానికి తెలిసేలా చేయాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాలు చేపట్టమని ఆయన తెలిపారు. చిన్న పెద్ద, మహిళలు అందరూ కలిసి ఈ వేడుకలలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని వారు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పడ్డ చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, ప్రజలు, మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

## శామీర్‌పేట మండలంలో

**శామీర్‌పేట, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. మంగళవారం శామీర్‌పేట మండలంలో, మూడుచింతలపల్లి మండలంలో, తూంకుంట మున్సిపాల్టీలో పలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు అన్ని గ్రామాల్లో ఆటపాటలతో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో గత వారం రోజుల కిందట అమావాస్య రోజున ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన బతుకమ్మ ఉత్సవాలు మంగళవారం జరిగిన సద్దుల బతుకమ్మ పండుగతో సంబరాలు ముగిశాయి. శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సందర్భంగ ఆయా మున్సిపాల్టీల కమిషనర్లు, అధికారులు, నాయకులు సద్దుల బతుకమ్మ పండుగ కోసం చెరువు, కుంటల వద్ద విద్యుత్ దీపాలతో పలు ఏర్పాట్లు చేశారు. గ్రామాల్లోని పలు వాడల్లో, ప్రధాన చౌరస్తాల వద్ద బతుకమ్మల ఆటలు ఆడి ఆ తరువాత ఊరేగింపుగా చెరువు, కుంటల వద్దకు బతుకమ్మలతో చేరుకుని బతుకమ్మ ఆటలు ఆడి ఆ తరువాత బతుకమ్మ గౌరమ్మలకు మహిళలు పూజలు చేసి ఆ తరువాత చెరువు,కుంటల్లో నిమజ్జనం చేశారు. పలు గ్రామాల్లో బతుకమ్మ సంబరాల కోసం స్థానిక నాయకులు పలువురు పాల్గొని ఏర్పాట్లు చేశారు. సద్దుల బతుకమ్మ పండుగలో మహిళలు ఆటపాటలతో ఉత్సాహంగ పాల్గొన్నారు.

### .. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** సద్దుల బతుకమ్మ పండుగతో బతుకమ్మ ఉత్సవాలు,సంబరాలు,వేడుకలు ముగిశాయి. భాద్రపద మాస అమావాస్య రోజున ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమై ఆశ్వయుజ మాస దుర్గాష్టమి రోజున సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగ బతుకమ్మలు పూజలందుకుని ఉత్సవాలు,సంబరాలు, వేడుకలు ముగిశాయి. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సద్దుల బతుకమ్మను ప్రకృతి ప్రసాదించిన వివిధ రకాల పూలతో పేర్చి ఆటపాటలతో గౌరమ్మను తలుస్తూ తమ సుఖ దుఖాలను పాటల రూపంలో పాడుతూ ఆటలు ఆడుతూ బతుకమ్మ పండుగను మహిళా అధికారులు, మహిళా ఉద్యోగులు, జిల్లా పలువురు అధికారులు పాల్గొని ఘనంగా జరుపుకున్నారు. వివిధ శాఖల అధికారులు బతుకమ్మలు చేసి ఆటపాటలతో బతుకమ్మ ఉత్సవాలను జరుపుకుని ఆ తరువాత బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఆర్‌డిఓ సాంబశివరావు, ఎస్సీ వెల్ఫేర్ అభివృద్ధి అధికారి వినోద్‌కుమార్, లీడ్ బ్యాంకు మేనేజర్ శివప్రసాద్, డిఐఇవో కిషన్, డివైఎస్‌ఓ వై.దామోదర్‌రెడ్డి, గ్రౌండ్‌వాటర్ డిపార్ట్‌మెంట్ అధికారి హరీశ్‌బాబు, డివిఏహెచ్‌ఓ డాక్టర్ ప్రభురాజ్, సమాచార శాఖ అధికారులు నాగాంజలి, స్వర్ణలత, సాంస్కృతిక కళాకారులు, కలెక్టరేట్ సిబ్బంది, మహి ళలు తదితరులు పాల్గొన్నారు. కలెక్టరేట్ వద్ద గత వారం రోజుల నుంచి జరిగిన బతుకమ్మ సంబరాలు మంగళవారం సాయంత్రంతో ముగిశాయి.



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్



బాబగూడలో సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్న మహిళలు



పొన్నాల్‌లో సద్దుల బతుకమ్మ సంబరాల దృశ్యం





మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద సద్దుల బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న జిల్లా వివిధ శాఖల అధికారులు, కళాకారుల దృశ్యం

### దుర్గామాతకు ఎంపీ రాజేందర్ పూజలు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** దసరా సందర్భంగా నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలతో భక్తి, ఆధ్యాత్మిక వాతారణం నెలకొందని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ప్రతిష్టించిన దుర్గామతను ఎంపీ ఈటల రాజేందర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. గురుకుల్ మైదానంలో శ్రీభవాని నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మండపాన్ని ఆకర్షణీయంగా ఏర్పాటు చేసి అమ్మవారిని ప్రతిష్టించి నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం అమ్మవారు శ్రీదుర్గాదేవి అలంకారంలలో భక్తులకు దర్శనమిచ్చారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ విచ్చేసి దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయగా నిర్వహకులు ఆయనను శాలువాతో సన్మానించి ప్రసాదం అందజేశారు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనియాదవ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు-మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, నిర్వహకులు కొమ్మిడి శివప్రదీప్‌రెడ్డి, కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, అనిల్‌గౌడ్, చెల్లక శ్రీధర్, భవానిదీక్షా పరులు తదితరులు పాల్గొన్నారు.

### అమ్మవారికి పావనియాదవ్ ప్రత్యేక పూజలు

ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన పలు దుర్గామత మండపాలను మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ సందర్శించారు. దసరా సందర్భంగా ఘట్‌కేసర్‌లోని అంబేద్కర్‌నగర్, బాలాజీనగర్ గీతామందిర్, గురుకుల్, కొండాపూర్, ఎదులాబాద్, మర్రిపల్లిగూడ, ఎన్ఎఫ్‌సీనగర్ తదితర కాలనీల్లో దుర్గామాత మండపాలు, అమ్మవారి దేవాలయాల్లో నవరాత్రి ఉత్సవాలను ఘనంగ నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ దంపతులు పలు చోట్ల అమ్మవారిని దర్శించుకొని పూజలు చేయగా నిర్వహకులు శాలువాతో సన్మానించారు. అంబేద్కర్ నగర్ పోచమ్మదేవాలయంలో అమ్మవారిని మాజీ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్‌తో పాటు సహకార సంఘం మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వంతెనకు ఇరువైపులా రోడ్డు వెడల్పు పనులు

**-దసరా తర్వాత హెచ్‌ఆర్‌డిసీ బీటీ**

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో నిర్మిస్తున్న రైల్వేవంతెనకు ఇరువైపులా సర్వీస్‌రోడ్డు వెడల్పు పనులు పూర్తి కాగానే హెచ్‌ఆర్‌డిసి అధికారులు బిటి రోడ్డు వేస్తారని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ తెలిపారు. వంతెనకు రెండు వైపులా బాధితులు తమ ఇళ్లు, దుకాణాలను రోడ్డు వెడల్పు కోసం వదిలిపెట్టగా అధికారులు జేసీబీతో కట్టడాలను కూల్చీవేయించారు. వంతెనకు ఇరువైపులా రోడ్డు వెడల్పు కోసం డోజర్‌తో చదును చేస్తుండగా మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్ మంగళవారం పనులను పరిశీలించారు. విద్యుత్ స్తంభాలు తొలగించి ఇంకా మిగిలిన నిర్మాణాలను కూల్చీవేయడం ద్వారా రోడ్డు అభివృద్ధికి ఆస్కారం ఉంటుందన్నారు. రెండు వైపులా రోడ్డు వెడల్పు చేస్తే బస్సుల రాకపోకలకు అవకాశం ఉంటుందని దసరా పండగ తర్వాత హెచ్‌ఆర్‌డిసి అధికారులు ఇరువైపులా బిటి రోడ్డు వేసేందుకు సిద్దంగా ఉన్నారని ఆమె పేర్కొన్నారు. ఆర్‌ఓబీ బాధితులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు అందరూ సహకరించి రోడ్డు అభివృద్ధికి తోడ్పాటు నందించాలని ఆమె కోరారు. మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులు రఫియుద్దిన్, ఫ్రైమ్‌లాండ్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మిడి జగన్మోహన్‌రెడ్డిలు ఉన్నారు.

## జిహెచ్‌ఎంసి కార్మికులకు చీరల పంపిణీ

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పేద కార్మికులకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్‌యాదవ్ చీరలను పంపిణీ చేశా రు. జీహెచ్ఎంసీ కార్మికులకు చందానగర్‌లోని ఆయన కార్యా లయంలో బతుకమ్మ, దసరా పర్వదిన సందర్భంగా ప్రత్యేక కానుకగా మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్‌యాదవ్ మాట్లాడుతూ. .ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా మహిళలకు చీరలను పంపిణీ చేయటం జరిగిందన్నారు. కేసీఆర్ హాయాంలో మహిళలకు బతుకమ్మ చీరలు అందేవని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద మహిళలను దగా చేసిందన్నారు. పేదలకు సేవచేసిన మనసున్న మహా రాజు కేసీఆర్ మాత్రమేనని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహేష్ నాయక్‌కు ఘన సత్కారం

**చిక్కడపల్లి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** తెలంగాణ పిబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో బాగ్‌లింగం పల్లి లంబాడీ తండాకు చెందిన వడిత్య నీలా, పంత్య దంపతుల కుమారుడు వడిత్య మహేష్ నాయక్ ఎంపీడీఓ గా ఎన్నికైన సందర్భంగా వాకర్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు పి.వి.రత్నాకర్‌రెడ్డి నేతృత్వంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. పరీక్షల్లో ర్యాంక్ రావడానికి కారణ మైన మహేష్‌నాయక్ తల్లిదండ్రులను కూడా అభినందిం చారు. రత్నాకర్‌రెడ్డి మాట్లాడుతూ ర్యాంక్ రావడానికి కృషి చేసిన తల్లిదండ్రుల కష్టాన్ని మరువకూడదని అలాగే సమ జాసేవతో పాటు పదవి బాధ్యతల పట్ల ఎంతో ఓర్పుతో ఉండీ పేదవారికి సహాయం చెయ్యాలని సలహా ఇచ్చారు. ఈ కార్య క్రమంలో వాకర్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు రమేష్ రెడ్డి, సేవా లాల్ సేన హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు వడిత్య కళ్యాణ్ నాయక్, అయిలినేని కిషన్‌రావు, స్కైలాబ్‌బాబు పాల్గొన్నారు.



హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు

## నాలా అక్రమణలపై చర్యలు తీసుకోవాలి

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ జోడిమెట్ల వద్ద నాలా అక్రమణలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీ మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. జోడిమెట్ల వద్ద గల నాలాను నూతన నిర్మాణాలతో అక్రమణలకు గురి అవుతుందని వెంటనే చర్యలు నాలా సమస్యను పరిష్కరించాలని లేనిచో సమస్య మున్ముందు మరింత తీవ్రమౌతుందని మాజీ మున్సిపల్ చైర్మన్ హైడ్రా అధికారులకు ఫిర్యాదు ద్వారా వివరించారు. ఫిర్యాదు చేసిన వారిలో నాయకులు అబ్బవతి నర్సింహ, ఆకిటి కృష్ణారెడ్డి, గవ్వల రాములు తదితరులున్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కేశంపేట సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామానికి చెందిన కర్రోల లక్ష్మమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందింది. ఈ విషయాన్ని తెలుసుకున్న కేశంపేట తాజా మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ.5000 వేలు, స్థానిక కాంగ్రెస్ నాయకులు రూ.5000 వేలను మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ లు తైద పర్వతాలు, జట్టూరి నాగిరెడ్డి, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కోడూరు శ్రీశైలం, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కోడూరు రాములు, కోడూరు నరసింహులు, ఎదిరె శ్రీశైలం, ఎదిరే మల్లేష్, పంది లింగం, సొంటె చెన్నయ్య, కరికె శ్రీనివాస్, కోడిగంటి జంగయ్య, పోరండ్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసుల నమోదుపై డిజిపికి ఫిర్యాదు



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**షాద్‌నగర్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** బిజెపి కార్యకర్తలపై షాద్ నగర్ పోలీసులు అక్రమ కేసు నమోదు చేశారని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య ధ్వజమెత్తారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు చిట్టెం లక్షీ ్మకాంత్ రెడ్డి, షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్, చౌదరి గూడ అధ్యక్షులు రాజు, కేశంపేట మండల అధ్యక్షురాలు రోల్ల రాధిక గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ నరసింహ యాదవ్, పసుపుల ప్రశాంత్ తదితరులతో కలిసి ఆయ ఎన మాట్లాడారు. ప్రతిపక్ష హోదాలో ప్రభుత్వ ఉదాసీనతను ప్రశ్నించడం తమ హక్కుని అన్నారు. అయితే గతంలో ఇదే బ్రిడ్జి నిర్మాణం కోసం ఆనాడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆందోళనలు ధర్నాలు చేశారని గురు_చేశారు. ఇటీవల వాగు ఉధృతికి కొట్టుకుపోయిన దస్తగిరి లింగం కుటుంబానికి న్యాయం చేయాలని మృతదేహంతో రోడ్డుపైన తమ పార్టీ కార్యకర్త పసుపుల ప్రశాంత్ ఆందోళన చేపట్టడంలో తప్పేముందని ప్రశ్నించారు. దస్తగిరి మరణంతో ఆ కుటుంబం వీధిన పడుతుందని భావించి న్యాయం కోసం రాస్తారోకోకు దిగి నట్లుగా చెప్పారు. పోలీసులు అతిగా ప్రవర్తిస్తున్నారని మండ ిపడ్డా రు. పట్టణ సిఐ తమ కార్యకర్త ప్రశాంత్‌పై అకారణంగా లాఠీచార్జ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నిష్పక్షపాతంగా వ్యవహ రించా ల్సి న పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల మాదిరిగా ఆలోచి స్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై డీజీపీకి లిఖిత ్పూర్వక ఫిర్యాదు చేస్తామన్నారు. బాధితుడు ప్రశాంత్, బిజెపి కార్యకర్తలు మహేందర్ తిరుపతి ముర్షద్ మురళి మహేష్ పద్మ కృష్ణయ్య జంబుల నరసింహ గొల్లరాజు మోటా శ్రీను కురు మయ్య నరసింహ తట్టేపల్లి



నరసింహ పాలాది శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రజా జీవితంలో పదవీవిరమణ తప్పనిసరి

**-కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

**వైద్యాధికారి వెంకటేశ్వరరావుకు ఘన వీడ్కోలు**

**రంగారెడ్డి అర్బన్, సెప్టెంబరు 30,ప్రభాతవార్త:** పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు పదవి విరమణ సందర్భంగా సమీకృత జిల్లాకార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో పదవి విరమణ కార్యక్రమం నిర్వహించి డాక్టర్ వెంకటేశ్వరరావు గారిని సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవి విరమణ అనేది ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో తప్పనిసరని, తన ఉద్యోగ జీవితంలో ఎలాంటి అవరోధం లేకుండా వీధి నిర్వహించడం జరిగిందని అన్నారు. పదవీ విరమణ తర్వాత మీ జీవితంఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కొత్త అధ్యాయం మీకు ప్రశాంతతను, సంతోషాన్ని ఇవ్వాలని ఆశిస్తున్నాను.

# సందీప్‌రెడ్డి సేవలు ఆదర్శనీయం

**ఎమ్మెల్యే మల్లారెడ్డి**

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 30, ప్రభాత వార్త:** ప్రజలకు అందుబాటులో ఉండి విస్తృతంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న యువకుడు సామల సందీప్‌రెడ్డికి మంచి రాజకీయ భవిష్యత్తు ఉందని మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని పోచారంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు దసరా పర్వదినం పురస్కరించుకుని మంగళవారం నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఎస్‌వైఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బీఆర్ఎస్ నాయకుడు సామల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన దుస్తుల పంపిణీకి ఎమ్మెల్యే మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి సేవా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు విస్మరించడంతో ప్రజల్లో వ్యతిరేకత భావం ఏర్పడిందని అన్నారు. యువనాయకుడు సందీప్ రెడ్డి బీదలకు, మున్సిపల్ సిబ్బందికి పండుగ సందర్భంగా కొత్త బట్టలు అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని అన్నారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో పనిచేసే పారిశుద్ధ్య సిబ్బందితో పాటు ఇటీవల మున్సిపల్‌లో విలీనమైన ప్రతాప సింగారం, కాచవాని సింగారం, చౌదరిగూడ, కొర్రెముల, వెంకటాపూర్ గ్రామాల సిబ్బందికి నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. యువ నాయకుడు సామల సందీప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్, మాజీ కౌన్సిలర్లు మెట్టు బాల్‌రెడ్డి, సింగిరెడ్డి సాయిరెడ్డి, నాయకులు సామల బుచ్చిరెడ్డి, సామల యాదవరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బండారి శ్రీనివాస్ గౌడ్, మంద సంజీవరెడ్డి, జక్కా వెంకట్‌రెడ్డి, పన్నాల కొండల్ రెడ్డి, దాసరి శంకర్, ఓరుగంటివెంకటేశ్ గౌడ్, నీరుడి శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



మున్సిపల్ సిబ్బందికి నూతన వస్త్రాలు పంపిణీలో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

# బతుకమ్మ నిమజ్జనానికి ముమ్మర ఏర్పాట్లు



సురసముద్రం చెరువును పరిశీలిస్తున్న ఉత్సవ కమిటి సభ్యులు

**ఆమనగల్లు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల కేంద్రంలో దసర పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటి ముమ్మర ఏర్పాట్లు చేస్తుంది. సద్దుల బతుకమ్మతోపాటు దసర వేడుకల ముగింపు కార్యక్రమంను ఘనంగా నిర్వహించేందుకు పనులను ప్రారంభించింది. గత రెండురోజుల నుండి ప్రత్యేకంగా సమావేశమై వేడుకల నిర్వహణపై కసరత్తు ప్రారంభించారు. ఎప్పటిలాగే ఈఏడాది కూడా వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు సాగుతున్నారు. ఈసారి మున్సిపాలిటిలో పాలకవర్గం లేకపోవడంతో సద్దుల బతుకమ్మ, దసర వేడుకలను నిర్వహించేందుకు తొలిసారి ఉత్సవ కమిటిని ఎన్నుకుని మొదటిసారి అన్ని పార్టీలకు, ప్రముఖులకు స్థానం కల్పించారు. గత రెండు రోజుల నుండి ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. వేడుకల నేపథ్యంలో పట్టణ ఆనవాయితిని కొనసాగించేందుకు ఉత్సవ కమిటి అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకుంటుంది. గతంలో కంటె ఈసారి మరింత ఘనంగా ఏర్పాట్లు చేసేందుకు ప్రణాళికలు రచించారు. అందులో భాగంగానే మంగళవారం ఉదయం స్థానిక సురసముద్రం చెరువులో బతుకమ్మ నిమ్మజన ప్రాంతాన్ని పరిశీలించి అందుకు కావలసిన ఏర్పాట్లు గుర్తించారు. అనంతరం దసరా వేడుకల ముగింపు జరిగే ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కావలసిన ఏర్పాట్లు పరిశీలించారు. బిజేపి రాష్ట్రనేత తల్లోజు ఆచారి పర్యవేక్షణలో ఉత్సవ కమిటి ఎప్పటికప్పుడు పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నారు. మున్సిపాలిటి కమిషనర్ శంకర్‌నాయక్‌తో కలిసి ప్రత్యేక సమావేశం, ప్రభుత్వం తరుపున చేపట్టే పనులను చర్చించారు. లైటింగ్, సౌండ్ సిస్టం, రావణాసుర దహన కార్యక్రమం, జమ్మి పూజ, వంటి ఏర్పాట్లపై సుధీర్ఘంగా చర్చజరిగింది. సమావేశంలో కండె హరిప్రసాద్, భీమనపల్లిదుర్గయ్య, గుర్రం కేశవులు, అప్పం శ్రీను, కాలె మల్లయ్య, చెక్కాల లక్ష్మణ్, గోరటి నర్సింహ్మా, కండె భాస్కర్, కాలె మల్లయ్య, తోటగిరియాదవ్, కోట్ల వెంకటేశ్, నిరంజన్‌గౌడ్, చెన్నకేశవులు, ఎర్రవోలు మహేశ్, పద్మప్రశాంత్, తోట ఆనంద్, చుక్క అల్లాజిగౌడ్, పాలరవి, పూజారి సురేందర్‌శర్మ, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

# పారిశుధ్య కార్మికులకు దసరా కానుక

**140మందికి రూ.2వేల చొప్పున ఎమ్మెల్యే నజరానా**

**షాద్‌నగర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** నిత్యం వీధుల్లోకి బయలుదేరి.. తెల్లవారేసరికి దుర్గంధ నిర్మూలన కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే సమాజ సేవకులు పారిశుద్ధ్య కార్మికులు.. అలాంటి పారిశుద్ధ్య కార్మికులకు నిరంతరం అండగా ఉండే షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరోసారి ఔదార్యాన్ని ప్రదర్శించారు. ప్రబాలిక పరిధిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులందరికీ రూ.2 వేల చొప్పున ఒక్కొక్కరికి దసరా నజరానాలు సొంతంగా అందించారు. మంగళవారం పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. 140 మంది కార్మికులందరికీ కలిపి మొత్తంగా రూ.2.80 లక్షలు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు లేకపోతే ఆరోగ్యం అగాధంలో పడుతుందని ఆయన అన్నారు. కరోనా సమయంలో వాళ్ల గనక లేకపోతే ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోయి ఉండేవని పేర్కొన్నారు. అలాంటి కార్మికులను ఆదుకోవాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఆయన స్పష్టం చేశారు. పురపాలిక కమిషనర్ సునీత, కాంగ్రెస్ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులకు నగదును అందజేస్తున్న ఎమ్మెల్యే

# తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలి



**.....ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ విష్ణువర్ధన్‌రెడ్డి**

**పెద్దేముల్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని, రైతుల సహకారంతోనే సంఘం అభివృద్ధి సాధ్యమని పెద్దేముల్ ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘంలో నిర్వహించిన 49వ సర్వసభ్యసమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల సౌలభ్యం కోసమే సంఘం ఏర్పాటు చేయబడిందని, తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే తిరిగి ఎక్కువ మొత్తంలో రుణాలను ఇచ్చేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. సొసైటిలో ప్రస్తుతం అసైన్డ్‌భూములకు రుణాలను ఇవ్వడంలేదని, ఒకవేళ ఇతర బ్యాంకులలో అట్టి భూములపై రుణాలు పొందాలనుకుంటే సంఘానికి బాకి ఉన్న రూపాయిలును చెల్లించాలని అన్నారు. మొండి బకాయిలు ఉన్న వారు మొత్తము చెల్లిస్తే వడ్డీలో 25 శాతము మాఫీ చేస్తామని, ఇట్టి అవకాశాన్ని సదివ్వినీయోగం చేసుకోవాలని అన్నారు. ప్రస్తుతం యూరియ కొరత ఉన్నందున రాబోయే రోజులలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా క్లస్టర్ వారిగా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రస్తుతం సొసైటి లాభాల బాటలో ఉందని, రైతులు తీసుకున్న రుణాలను రెగ్యులర్‌గా రెన్యువల్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఎస్‌బిఐ చీప్ మేనేజర్ శ్రీనివాస్ రంగారెడ్డి, సిఈఓ మురళిగౌడ్, డైరెక్టర్లు కోహీర్ రవిశంకర్, సిహెచ్ దస్థప్ప, గోపాల్, రైతులు కిషన్‌రావు, పి.ప్రకాశం, ఉపేందర్, అనంతయ్య, పెంటప్ప సొసైటి సిబ్బంది ఫయాజ్, ప్రవీన్, పెంటప్ప, మానెప్ప తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే పిఏసిఎస్ లక్ష్యం

**-చైర్మెన్ సత్యనారాయణ రెడ్డి**

**ధారూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** రైతుల సంక్షేమమే లక్ష్యంగా పాలకవర్గం, అధికార సిబ్బంది కలిసి పనిచేస్తామని ధారూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వై.సత్యనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం ధారూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ అకౌంటెంట్ నయీమ్ లావాదేవీలకు సంబంధించిన లెక్కల ు చదివి వినిపించారు. అనంతరం చైర్మన్ ఆధ్వర్యంలో పాలకవర్గం పిఏసిఎస్ ఆర్థిక వనరులు, పంట, దీర్ఘకాలిక రుణ బకాయిల వసూళ్లు, రుణాల మంజూరు తదితర అంశాలపై సమీక్షిస్తూ సమావేశంలో చర్చించారు. పిఏసిఎస్ ద్వారా 14 కోట్ల 13 లక్షల 47 వేల 858 రూపాయలు రైతులకు పంట రుణాలు ఇచ్చామని చైర్మన్ వివరించారు. అలాగే బంగారు ఆభరణాలపై 3,93,17,200 ఇచ్చామని చెప్పారు. త్వరలో రైతుల కోసం ఓ టి ఎస్ (వన్ టైం సెటిల్మెంట్)విధానాలు తీసుకొస్తామని తీసుకొస్తామన్నారు. ఓటిఎస్ ద్వారా పెండింగ్ లో ఉన్న రుణాల ు ఒక్కసారి చెల్లిస్తే మిత్తి తగ్గించడం జరుగుతుందన్నారు. రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు. ధారూర్ లో రైస్ మిల్ ఏర్పాటు చేయడంతో రైతులకు మేలు జరిగిందన్నారు. ఇంకా సహకార సంఘం ద్వారా రైతులకు మేలు జరిగేది చేస్తానని చెప్పారు. అనంతరం పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిఎస్‌సి సెంటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ నర్సింలు, టి ఎస్ ఎస్ డైరెక్టర్ లు సుధాకర్ గౌడ్, గోపాల్ రెడ్డి, గాఫర్, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న పిఏసిఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి



విద్యతో పాటు యువత క్రీడలపై దృష్టి పెట్టాలి

# విద్యతో పాటు యువత క్రీడలపై దృష్టి పెట్టాలి

**కేశంపేట సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామంలో దసరా సందర్భంగా ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంటును మంగళవారం కాకునూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు. ఈ పోటీలలో మొత్తం ఆరు జట్లు పాల్గొంటున్నాయి. పోటీలలో పాల్గొని గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతి రూ.10,000 వేలు ,రెండవ బహుమతి రూ.7000 వేలు, మూడో బహుమతి రూ.4000 వేలను అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ. ఇలాంటి పోటీలను క్రీడాకారులు వేదికగా చేసుకొని యువత జిల్లా, రాష్ట్ర స్థాయిల తో పాటు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి పోటీల ను నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

## విద్యార్థుల కెరీర్‌కు టూరిజం శిక్షణ దోహదం

**కొత్తూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** దసరా సెలవులను సద్వినియోగం చేసుకున్న పాలమాకుల మోడల్ కాలేజీ మరియు కళాశాల విద్యార్థులు. తెలంగాణ ఆదర్శ పాఠశాల పాలమాకులలోని మోడల్ స్కూల్ మరియు కాలేజ్ ఇంటర్మీడియట్ విద్యార్థులు దసరా సెలవులను సద్వినియోగం చేసుకుంటూ వృత్తి విద్యలో ముందడుగు వేస్తున్నారు. విద్యార్థులకు భవిష్యత్తులో ఉపయుక్తమయ్యే విధంగా టూరిజం హాస్పిటాలిటీ కోర్సు శిక్షణలో భాగంగా హైదరాబాద్ బేగంపేటలోని తెలంగాణ టూరిజం ప్లాజాలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో విద్యార్థులు ప్రత్యక్ష అనుభవాన్ని సొంతం చేసుకుంటూ, పర్యాటక రంగం, హోటల్ మేనేజ్‌మెంట్, అతిథి సత్కారం వంటి విభాగాలలో నైపుణ్యాలను పెంపొందించుకున్నారు. పాఠశాల తరగతి గదులకే పరిమితం కాకుండా, ప్రాక్టికల్‌గా అనుభవం పొందే అవకాశం రావడం తమ భవిష్యత్తు కెరీర్‌కి దోహదం చేస్తుందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంపై స్పందించిన కళాశాల ప్రధానోపాధ్యాయురాలు రజనీ కుమారి మాట్లాడుతూ, విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు వృత్తి నైపుణ్యాలను కూడా పొందేలా ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరం. భవిష్యత్తులో పర్యాటక రంగంలో, హాస్పిటాలిటీ రంగంలో వారు మంచి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు. ఈ అరుదైన అవకాశం కల్పించినందుకు తెలంగాణ టూరిజం శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు.



రైతులకు సబ్సిడి విత్తనాలు అందజేస్తున్న ఏఓ శ్రీనివాస్‌గౌడ్

## రైతులకు సబ్సిడీపై వేరుశనగ విత్తనాలు

**ఆమనగల్లు, సెప్టెంబర్30, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలంలో పలు గ్రామాల రైతులకు సబ్సిడీపై వేరుశనగ, కదిరి లేపాక్షి రకం విత్తనాలు మండల వ్యవసాయశాఖాధికారులు అందజేశారు. జాతీయ ఆహార భద్రత మిషన్ ( నూనె గింజలు) విభాగం క్రింద రైతులకు వందశాతం సబ్సిడితో విత్తనాలు అందించినట్లు వారు తెలిపారు. సంకటోనీపల్లి, మంగళ పల్లి, మూర్తుజపల్లీ గ్రామంలో 250 ఎకరాలకు వేరుసెనగ, కదిరి లేపాక్షి రకం విత్తనాలు 200 క్వింటాళ్ల పంపిణి చేసినట్లు మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని రైతు వేదిక లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రైతులకు విత్తనాలు అందించినట్లు ఆయన వివరించారు. కాగా ఈవిత్తనాలతో పండించిన పంట దిగుబడిని తిరిగి వ్యవసాయశాఖకే విక్రయించాలని ఏఓ పి.శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మహారాజా కోఆర్డినేటర్ హరి మోహన్ రెడ్డి, ఏఈఓలు గాయత్రి, నిఖిత, భూదేవి మీనాక్షి ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి కాంగ్రెస్‌లోభారీ చేరికలు



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వారికి కండువా వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

**శంకర్‌పల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** శంకర్ పల్లి మండలానికి చెందిన 150 మంది పలువురు బిఆర్ఎస్, బిజెపి నాయకులు గోపులారం మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ ఆధ్వర్యంలో, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సమక్షంలో, కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ పల్లి మండలంలోని గోపులారం మహారాజ్ పెట్ ఇరుకుంట తండా, దొంతన్ పల్లి గ్రామాల నుండి పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు, ఇందులో ముఖ్యంగా గోపులారం మాజీ ఎంపిటిసి సత్యనారాయణ రెడ్డి బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరగా, మహారాజ్ పేట్ మాజీ ఉపసర్పంచ్ జోగు నరసింహ బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు, అదేవిధంగా మహారాజ్ పేట్ కు చెందినటువంటి మాజీ సర్పంచ్ మానేమ్మ సామయ్య, ఇరుకుట తండా మాజీ ఉపసర్పంచ్ లక్ష్మ ణ్ నాయక్ బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గోపులారం గ్రామం నుండి సొసైటి డైరెక్టర్ లింగారెడ్డి, రవీందర్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ సత్యనారాయణ, గోపులారం విలేజ్ బిఆర్ఎస్ నాయకులు రాఘవేందర్ నాయకులు కిషన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో తొం డ గొట్టయ్య, మహేందర్, శ్రీకాంత్, ప్రశాంత్, గణేష్ గౌడ్, గోపు లారం, మహారాజ్పేట్ ఇరుకుంట తండా, దొంతనపల్లి గ్రామాలకు చెందినటువంటి నాయకులు,పార్టీకార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన ప్రత్యేక ఆరోగ్య శిబిరం

**దుద్యాల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని హకీంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరం విజయవంతంగా ముగిసిందని వైద్యురాలు డాక్టర్ వందన రాజన్ పేర్కొన్నారు. మంగళవారం దంత సంబంధిత వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి కావాల్సిన మందుల ు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ ఆధ్వర్యంలో ఈనెల 19, 23, 26, 30 తేదీలలో ప్రత్యేక వైద్య చికిత్సలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి చికిత్స అందించామన్నారు. 19న సాధారణ వైద్య చికిత్సలు, 23న చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన చికిత్సలు, 26న చర్మవ్యాధులకు సంబంధించిన చికిత్సలు, 30న దంతాలకు సంబంధించిన చికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. అన్ని రకాల చికిత్సలకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని అన్నారు. మంగళవారం 66 మందికి దంతాలకు సంబంధించిన చికిత్సలు చేసినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా చాలామంది పరీక్షలు చేయించుకుని నివారణ మందులు తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో దంత సంబంధిత వ్యాధుల వైద్యులు డాక్టర్ ప్రియాంక, ఎంఎల్ హెచ్ పి డాక్టర్ సౌమ్యరాణి, సూపర్వైజర్ వజ్రమాల, ఏఎన్ఎం విజయలక్ష్మి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, యుగంధర్ రెడ్డి ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు



శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



శ్రీనివాసకాలనీలోని దుర్గామాత సందర్శించిన టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి



భవానీమాత ఆలయంలో పూజలు చేస్తున్న దృశ్యం



గాంధీనగర్ కాలనీలోని దుర్గామాత వద్ద పూజలో పాల్గొన్న భక్తులు



దుర్గామాత వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్సీనవీన్ కుమార్ రెడ్డి



పల్లకి మోస్తున్న ఎమ్మెల్యే శంకర్



తలకొండపల్లిలో జరిగిన నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు



మల్లారెడ్డిగూడ గ్రామంలో అమ్మవారికి పూజలు చేస్తున్న మహిళలు

# నమస్తే సదానందరూపే..

## శ్రీదుర్గాదేవి అవతారంలో అమ్మవారు

### ఉమ్మడి జిల్లాలో భక్తి శ్రద్ధలతో శరన్నవరాత్రి ఉత్సవాలు

**ఆమనగల్లు,సెప్టెంబర్30 , ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కొనసాగుతున్న శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మంగళవారం నాటికి తొమ్మిదవ రోజుకు చేరుకున్నాయి. నిష్ఠనియమాలతో భక్తులు అమ్మవారిని వివిధ అలంకారంతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దుర్గమాత మండపాలను శోభాయమానంగా తీర్చిదిద్ది ఆకట్టుకున్నారు. తొమ్మిదవరోజు అమ్మవారు భకులకు శ్రీదుర్గాదేవి అవతారంలో దర్శనమిచ్చింది. నిత్యపూజలతోపాటు ప్రత్యేక హోమాలు నిర్వహించారు. అమ్మవారి పూజలు భక్తిశ్రద్దల మధ్య శాస్త్రోక్తంగా కొనసాగాయి. ఉత్సవాలకు పెద్దసంఖ్యలో భక్తులు హాజరై శ్రీ దుర్గాదేవిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పట్టణంలోని శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో జరుగుతున్న శ్రీదేవినవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. లకుమారపు రాణి రాములు దంపతులు హోమం పూజలు చేశారు. ఆలయ అభివృద్ధి కమిటి అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త ఆధ్వర్యంలో ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. ఆలయ పూజారులు శీనయ్య, దినేష్‌లు శాస్త్రోక్తంగా చేస్తున్న హోమాలు, ప్రత్యేక పూజలతో అమ్మవారి నామస్మరణతో ప్రధాన ఆలయం విరజిల్లుతుంది. కాగా ఉత్సవాలకు హాజరైన భక్తులకు అన్నప్రసాదం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటి అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త, ప్రధాన కార్యదర్శి బికుమాండ్ల నర్సింహ్మాగుప్త, బిలకంటి రంగయ్య, డాక్టర్ బికుమాండ్ల శ్రీనివాస్‌గుప్త, అర్థం లక్ష్మయ్య, పాండయ్య, మంచుకొండ చంద్రశేఖర్, వ ంచుకొండ విష్ణువర్ధన్, మెండెం చంద్రశేఖర్‌గుప్త, కండె సుమన్, వాళ్లకంటి శ్రీనివాస్, కండె లింగయ్య, నటరాజ్‌యాదయ్యగుప్త, వెంకటయ్య, విడియాల ఆనంద్, బుచ్చయ్య, సుమన్, దొంతు శ్రీను, ఉప్పల శ్యాంసుందర్, పి. కృష్ణయ్య, నర్సింహ్మా తదితరులు ఉన్నారు.

### దుర్గామాతను దర్శించుకున్న టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి

ఆమనగల్లు పట్టణంలోని శ్రీనివాసకాలనీలో ప్రతిష్టించిన దుర్గమాత మండపాన్ని టాస్క్ సిఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సందర్శించారు. మండపంలోని దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటి సభ్యులు సుంకిరెడ్డికి ఆధ్యాత్మిక సంప్రదాయం ప్రకారం శాస్త్రోక్తంగా స్వాగతం పలికారు. లక్షలు వెచ్చించి రూపొందించిన ఆలయం చూడముచ్చటగా ఉందని సుంకరెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులకృషిని కొనియాడారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు మామిడిశెట్టి ప్రవీణ్, పాతకోట హిందూ శ్రీశైలం, దాస్యం వంశీ, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

### అన్నోజిగూడలో ....

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ అన్నోజిగూడ గాయత్రీ ఆలయంలో అమ్మవారు మంగళవారం మైసాసురమర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో నవ చండీయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి, ట్రస్టు సభ్యులు నాభోతు సిద్ధిరాములు గుప్తా, చెన్నమనేని వెంకటరావ్, పి. నర్సింహారావు, మోహన్‌రావు, వేణుగోపాల్ శర్మ, గాలి బిక్షపతి, ఆలయ అర్చకులు కార్తీక్, కౌశిక్, వినిల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

### ఎలికట్ట భవాని మాత దేవాలయంలో అభిషేకం ....

**షాద్‌నగర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** ఫరూఖ్ నగర్ మండలం ఎల్లికట్ట అంబ భవాని మాత దేవాలయం అభిషేకం, అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న. కొత్తూర్ మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి ,పెంజర్ల అనంత పద్మనాభ ఆలయ కమిటీ చైర్మన్ బెజవాడ అనిత రెడ్డి దంపతులు,ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి,అనిత రెడ్డి దంపతులు సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాజు,రాజు,శ్రీపాడ్ రెడ్డి, కృప ద్ రెడ్డి,సాయి యాదవ్ శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### గాంధీనగర్ కాలనీలో ...

**షాద్‌నగర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల లో భాగంగా పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చేగురి వేణుగోపాల్ (కట్టెల వేణు) మంగళవారం పెద్ద ఎత్తున భవాని మండపం వద్ద ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ స్థానిక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, జిల్లా నాయకులు లక్కాకుల రమేష్ కుమార్ నరసింహారెడ్డి తదితరు జర్నలిస్టు హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది గాంధీనగర్ కాలనీలో శరన్నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని, అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. అన్నదాన కార్యక్రమానికి హాజరై దేవీ ప్రసాదాన్నీ స్వీకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా భవాని మాత మండపంలో స్థానిక జర్నలిస్టులను ఆయన శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, జర్నలిస్టులు రాజశేఖర్ గౌడ్, శ్రీశైలం, విష్ణు, శ్రీనివాస్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## లోకాలను కాచే తల్లి భవానమ్మ

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** లోకాలను కాచే తల్లి అమ్మలగన్న అమ్మ భవాని మాత అని ఈ దసరా సందర్భంగా ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆ తల్లి దీవెనలతో వెలుగులు నింపాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని భవాని మాత ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారి పల్లకి సేవలో పాత్రులయ్యారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవాని మాత దేవాలయంలో దేవి ఉత్సవాల సందర్భంగా జరుగుతున్న అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో ఆహ్లాదకరంగా ఉన్నాయని అమ్మవారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని ఎమ్మెల్యే కోరారు. ఆలయ అభివృద్ధి ఈ ప్రాంత ఆధ్యాత్మిక అభివృద్ధి కోసం పర్యాటక ప్రాంతం అభివృద్ధి కోసం ప్రభుత్వం ధనవంతు కృషి చేస్తుందని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడి రాజు నేతలుశ్రీకాంత్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, అగ్గనూర్ బ్సస్వ, చెంది తిరుపతి రెడ్డి, కృష్ణ రెడ్డి, కె కె కృష్ణ, చంద్ర శేఖర్, సత్యనారాయణ రెడ్డి, శ్రీను నాయక్, నెహ్రూ నాయక్, సత్యనారాయణ రెడ్డి, శ్రీశైలం,శ్రీపాద్ రెడ్డి, కృపాడ్ రెడ్డి, రాజు, మాణిక్యం రాజు,బడ్డ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

### నందిగామ మండల కేంద్రంలో ..

**నందిగామ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నందిగామ మండల కేంద్రంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాతకు మంగళవారం ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ లు పూజలు చేశారు. అనంతరం మాజీ ఎంపీటీసీ ఎర్ర అంజయ్య గౌడ్ నిర్వహించిన అన్న ప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వంకాయల నారాయణరెడ్డి, జిల్లెల్ల వెంకట్ రెడ్డి,రామన్న, జిల్లెల్ల జనార్దన్ రెడ్డి, దామోదర్ రెడ్డి,రామేశ్వర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,శివాజీ యూత్ చంద్రశేఖర్ రెడ్డి, సార రవికుమార్, శ్రీహరి గౌడ్,సంతోష్, చంద్రశేఖర్,వెంకటేష్ గౌడ్, అగ్గి సూరి, తదితరులు పాల్గొన్నారు.

### అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

**తలకొండపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తలకొండపల్లి మండల కేంద్రంలో స్థానిక నేతలు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గామాత దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత జోతయ్య, టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య, మాజీ వార్డ్ మెంబర్స్ నుకం కోటీశ్వర్, దశరథ, రవికుమార్, నర్సింహా, కటికల మధు, మెకానిక్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

### షాబాద్ మండలంలో....

**షాబాద్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** దసరా నవరాత్రి ఉత్సవాలను షాబాద్ మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండల పరిధిలోని మల్లారెడ్డి గూడ, షాబాద్, నాగర్ కుంట, హైతాబాద్ వివిధ గ్రామాల్లో దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**పెద్దేముల్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** దుర్గాభవాని మాతా ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం పెద్దేముల్ మండలం కందనెల్లిలో మాజీ సర్పంచ్ బాల్‌రామ్ నిర్వహించిన దుర్గాభవాని మాత పూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు దుర్గాభవాని మాత పూజలు నిర్వహించడం, ఒక్కొ రోజు ఒక్కొ రూపంతో అమ్మవారు దర్శనమీయడం మహాభాగ్యమని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో తాండూరు ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, రాబోయే దసరా పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రుక్మాపూర్ రమేష్, మారెపల్లి వెంకట్‌రెడ్డి, మన్‌సాన్‌పల్లి రవి నాయక్, మాజీ సర్పంచ్ పాండు నాయక్, గుడాల చందర్, టి.సర్వేశ్వర్‌రెడ్డి, సిహెచ్ శ్రీనివాస్‌రెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.




భవాని మాత పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్



అన్నోజిగూడలో మైసాసురమర్ధిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు దృశ్యం

## అవుషాపూర్‌లో ఘనంగా చండీహోమం

### -భక్తులకు అన్నప్రసాద వితరణ

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్‌లో మంగళవారం ఛండీహోమం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల మైదానంలో దుర్గాదేవి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో దుర్గామాతను ప్రతిష్టించి నిత్యం భక్తితో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భవాని దీక్షాపరులు అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరించి నిత్య పూజలు జరుపుతున్నారు. మంగళవారం దుర్గామాత మండపం ఆవరణలో అర్చకులు సాకేత్‌శర్మ మంత్రోచ్చారణాల మధ్య నిర్వహకులు పన్నాల కొండల్‌రెడ్డి దంపతులు, ఉత్సవ సమితి సభ్యులు గణపతి, ఛండీహోమం నిర్వహించారు. మండపం ఆవరణలో సాయంత్రం జిల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జిల్లాల ప్రభాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దుర్గామాతను దర్శించుకొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈకార్యక్రమంలో సత్యనారాయణ, జిల్లాల ప్రభాకర్‌రెడ్డి, మధుసూధన్‌గౌడ్, వినయ్, మచ్చ శ్రీనివాస్, అఖిల్‌రెడ్డి, జుట్టు రాజు, పరుశురాములుగౌడ్, శివ, ఆదర్శగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అవుషాపూర్‌లో దుర్గామాత మండపం ఆవరణలో హోమం నిర్వహిస్తున్న భవాని మాలధారులు



ఘట్‌కేసర్‌లో దుర్గాదేవి అలంకారంలో అమ్మవారు

## శ్రీశృంగేరి పీఠంలో ఘనంగా దేవినవరాత్రులు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పట్టణంలోని శ్రీశృంగేరి ఫీఠం హరిహరభవాని క్షేత్రంలో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అర్చకులు జాగర్లపూడి రాధాకృష్ణమూర్తిశర్మ, శ్రీకృష్ణలు అమ్మవారిని వివిధ శక్తి రూపాలలో అలంకరించి నిత్యం ప్రత్యేక పూజలు చేస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకొని పలు రకాల నైవేధ్యాలు సమర్పించి పూజలు జరుపుతున్నారు. పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని మండపంలో దుర్గామాతను ప్రతిష్టించి నిత్యం అమ్మవారికి అర్చన, కుంకుమార్చన తదితర పూజలు చేస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం అమ్మవారు శ్రీదుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి కరెన్సీ నోట్ల మాల వేసి అలంకరించారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్‌కు చెందిన రామిడి లావణ్య, నరేందర్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.